సాక్షి
రంగారెడ్డి
బుధవారం । 3 । మే । 2023



మహేశ్వరంతో అనుబంధం

న్యాయ సేవలు అందించడంలో అన్ని తీపి గుర్తులే ఉన్నాయని మహేశ్వరం కోర్టు జడ్జి ఫర్హీన్ కౌసర్ పేర్కొన్నారు. 8లో▸



మూటతో వెళ్లి..

పసికందు కొనుగోలు మహిళ హత్యకు దారి తీసింది. మృతదేహాన్ని మూటగట్టి పడే సేందుకు వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. 8లో▸

ఎల్లమ్మ భక్తులకు మిల్లెట్ లడ్డూ

సనత్‌నగర్: ఉత్తరాదిన కాశీకి వెళ్లిన భక్తులు అక్కడి ప్రసాదంగా మిల్లెట్ (చిరు ధాన్యాలు) లడ్డూను రుచి చూసుంటారు. ఇప్పుడా లడ్డూ బల్కంపేట ఎల్లమ్మ భక్తులకు అందుబాటులోకి రానుంది. ఆలయ ఈఓ అన్నపూర్ణ ఆహార నిపుణులతో చర్చించి అరికెలు, కొర్రలు, సామలు, ఊదలు, అండు కొర్రలతో పాటు బెల్లం, కాజు, కిస్మిస్, నెయ్యి ఉపయోగించి లడ్డూల శాంపిల్స్ తయారు చేయించారు.



నేరేడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న కలెక్టర్ హరీశ్

న్యూస్‌రీల్

ఆధ్యాత్మిక చికిత్సతో సెల్ఫ్ హీలింగ్

సాక్షి, సిటీబ్యూరో: ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక స్వయం స్వస్థత (సెల్ఫ్ హీలింగ్) అవసరమని సినీ నిర్మాత అల్లు అరవింద్ అన్నారు. జూబ్లీహిల్స్ వేదికగా హీలింగ్ సెంటర్ 'సాక్రెడ్ పాత్స్'ను ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన కార్యక్రమాన్ని మంగళవారం ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని మైస్కేప్ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. సినీనటి రకుల్‌ప్రీత్ సింగ్, కొణిదెల సురేఖ, సుస్మిత, నటి మంచు లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'సాక్రెడ్ పాత్స్' వ్యవస్థాపకురాలు ఉష మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక– పవిత్రమైన మార్గాలు స్వీయ స్వస్థతను, మానసిక అంతర్గత ఆలోచనలను క్రమబద్ధీకరిస్తాయన్నారు. సెల్ఫ్ హీలింగ్ వైద్య బోధనాశాస్త్రం దశాబ్దాల పూర్వీకుల అధ్యయనాల నుంచి సంగ్రహించిందని ఆమె పేర్కొన్నారు. మానసిక స్వస్థతకు అనువైన వైద్యవిధానాలు చాలా అవసరమని రకుల్‌ప్రీత్ సింగ్ చెప్పారు. ఉషా స్వశక్తి స్వీయ– సాధికారత క్యాప్సూల్‌ను ఆవిష్కరించారు. ప్రముఖ సంగీత మాంత్రికులు షమ్నం విర్మాణి, శ్రీవర్ధ మిత్రుండే సంగీత విభావరి విశేషంగా ఆకట్టుకుంది.

సందడిగా.. సరదాగా..

ఓక్రిడ్జ్ స్కూల్‌ను సందర్శించిన ముత్తయ్య మురళీధరన్, డేల్ స్టెయిన్



దిగ్గజ క్రికెటర్లకు బ్యాట్‌లు పైకెత్తి స్వాగతం పలుకుతున్న ఓక్రిడ్జ్ స్కూల్ విద్యార్థులు

రాయదుర్గం: హైదరాబాద్ బిర్యానీ అంటే తనకెంతో ఇష్టమని సన్ రైజర్స్ స్ట్రాటజిక్ కోచ్ ముత్తయ్య మురళీధరన్ పేర్కొన్నారు. ఖాజాగూడలోని ఓక్రిడ్జ్ అంతర్జాతీయ పాఠశాలను మంగళవారం ముత్తయ్య మురళీధరన్, ఫాస్ట్ బౌలింగ్ కోచ్ డేల్ స్టెయిన్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో ముచ్చటించారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. విద్యార్థులతో సరదాగా ఫొటోలు దిగారు. 'తనకు తెలుగు రాకపోయినా ఆ భాషా చిత్రాలు చూస్తుంటాన'న్నారు. తెలుగులో తన ఫేవరెట్ మూవీ 'బాహుబలి' అని ముత్తయ్య మురళీధరన్ చెప్పారు. విద్యార్థులు అడిగిన ఓ ప్రశ్నకు తాను తమిళం, మళయాల భాషలను అనర్గళంగా మాట్లాడతానని సమాధానం చెప్పారు. డేల్ స్టెయిన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పాఠశాల స్థాయి నుంచే క్రీడల్లో రాణించేలా పట్టుదల, కృషిని కొనసాగిస్తే భవిష్యత్తులో రాణించేందుకు అవకాశం ఉంటుందన్నారు. తన జీవితంలో క్రికెటర్‌గా గుర్తింపు పొందేందుకు పడిన కష్టాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. అంతకుముందు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ క్రిష్టఫర్ షార్ట్, ప్రిన్సిపాల్ దీపికారావుతో వారు సమావేశమయ్యారు.

ప్రగతి చక్రం..
మర్యాద మంత్రం



షాద్‌నగర్ డిపోలో ఇటీవల కండక్టర్లకు శిక్షణ ఇస్తున్న అధికారి

ప్రయాణికులను ఆకట్టుకునేందుకు ఆర్టీసీ చర్యలు

- టీ యాక్టు పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం
- నిపుణులతో కండక్టర్లకు పాఠాలు
- ఆదాయం పెంపుపై దృష్టి

షాద్‌నగర్: ప్రయాణికులకు మరింత చేరువయ్యేందుకు ఆర్టీసీ సంస్థ చర్యలు చేపట్టింది. మర్యాద మంత్రంతో ఆకట్టుకుని డిపోలను లాభాలబాట పట్టించేందుకు శ్రీకారం చుట్టింది.ఈ మేరకు ఉద్యోగులను అన్నివిధాలా సన్నద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా నేటీ యాక్టు పేరుతో సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహిస్తోంది.విడతలవారీగా ఇచ్చే శిక్షణలో భాగంగా మొదటగా కండక్టర్లకు అవగాహన కల్పించారు.

ప్రయాణికుల మనసు గెలిచేలా..

సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు చాలామంది ప్రైవేటు వాహనాలకంటే ఆర్టీసీ బస్సుల వైపే మొగ్గు చూపుతుంటారు. ప్రయాణ సమయంలో కొంత మంది సిబ్బంది మాటతీరుతో ప్రయాణికుల మనస్సు నొచ్చుకుంటుంది. మళ్లీ ఆర్టీసీ బస్సులో ప్రయాణం వద్దనే భావనకు వస్తుంటారు. ఇలాంటి పరిస్థితులకు చెక్ చెప్పేందుకు సంస్థ చాలెంజ్ ఫర్ ట్రైనింగ్ (టీయాక్టు) కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కార్యక్రమంలో భాగంగా ఉన్నతాధికారులు కండక్టర్లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రయాణికులతో మర్యాదగా ఎలా మెలగాలి, సంస్థ ఆదాయాన్ని ఏవిధంగా పెంచుకోవాలన్న విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు.

శిక్షణలోని అంశాలివే..

- ప్రయాణికులు బస్సు ఎక్కిన తర్వాత వారిని సర్, మేడం, మే ఐ హెల్ప్ యూ, థాంక్యూ వంటి పదాలతో సంభోదించి ఆకట్టుకోవాలి.
- ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారిని అతిథులుగా భావించాలి.
- ప్రజలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించినప్పుడే సంస్థ మనుగడ సాధ్యమనే విషయాన్ని సిబ్బంది గుర్తించాలి.
- మహిళలు, వృద్ధులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు బస్సుల్లో ప్రయాణించే సమయంలో వారి వద్ద వస్తువులు అధికంగా ఉంటే వారు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు సహకరించాలి. వారిని ప్రత్యేకంగా కేటాయించిన సీట్లలో కూర్చోబెట్టేందుకు చొరవ తీసుకోవాలి.
- ప్రయాణికులు అడిగే సందేహాలకు సిబ్బంది ఓపికతో సమాధానం చెప్పాలి.
- సంస్థ అందించే రాయితీలు, బస్‌పాసులు, ఇతర సమాచారాన్ని ప్రయాణికులకు వివరించాలి.
- విభిన్న మనస్తత్వాలు కలిగిన వ్యక్తులు బస్సుల్లో ప్రయాణం సాగిస్తుంటారు. వారి మధ్య గొడవలు జరిగే అవకాశాలు ఉంటాయి. అలాంటప్పుడు వారిని సముదాయించి నచ్చజెప్పేందుకు ప్రయత్నించాలి.
- ప్రస్తుతం ఆర్టీసీ పరిస్థితిని సిబ్బందికి వివరించడంతో పాటు, ఆదాయం, ఖర్చులు, జీతభత్యాలు, నిర్వహణ తదితరాలపై పూర్తి అవగాహన కల్పిస్తూ సిబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతలను శిక్షణతో వివరిస్తున్నారు.

నిపుణులతో శిక్షణ

ప్రయాణికులతో ఆర్టీసీ సిబ్బంది ఏవిధంగా మెలగాలన్న దానిపై సంస్థ ఉన్నతాధికారులు నిపుణులతో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.సిబ్బందికి సులభంగా అర్థమయ్యేందుకు గాను రిటైర్డ్ ఉద్యోగులు, మనస్తత్వ నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నారు. విధులకు ఆటంకం కలగకుండా వారంతపు సెలవుల్లో కేటగిరీల వారీగా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు.

అవగాహన కల్పించాం



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిపోలో ఉన్న కండక్టర్లకు శిక్షణ తరగతులు నిర్వహించాం. ప్రయాణికులతో ఏవిధంగా మెలగాలన్న విషయంపై అవగాహన కల్పించాం.


– ఉష, డీఎం, షాద్‌నగర్ డిపో

నైపుణ్యం పెంచేందుకు..



ప్రయాణిలకుతో సంస్థ సిబ్బంది ఎలా ఉండాలి, సంస్థ ఎలా పురోభివృద్ధి సాధించాలి అనేదానిపై టీ యాక్టు పేరుతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సిబ్బందిలో నైపుణ్యం పెంచేలా శిక్షణ ఇస్తున్నాం.

– శ్రీదేవి, ఆర్టీసీ రీజినల్ మేనేజర్



నక్కర్తమేడిపల్లిలో కొనసాగుతున్న పోలీస్ ఔట్ పోస్ట్

ఫార్మాసిటీ ఠాణాకు అడుగులు

- నక్కర్తమేడిపల్లి సమీపంలో నిర్మాణానికి సన్నాహాలు
- తాత్కాలిక పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు
- విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది
- త్వరలో ఎస్‌హెచ్‌ఓగా సీఐ, ఇద్దరు ఎస్‌ఐలు, పది మందికిపైగా సిబ్బంది నియామకం

యాచారం: కేసీఆర్ సర్కార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మాసిటీకి రక్షణ, శాంతిభద్రతల నిమిత్తం ప్రత్యేకంగా హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్‌ను మంజూరు చేసింది. ప్రపంచ స్థాయిలో పేరొచ్చే ఫార్మాసిటీకి అంతే స్థాయిలో రక్షణ కల్పించేలా, భవిష్యత్తులో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అత్యాధునిక సౌకర్యాలతో కూడిన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి నిర్ణయించింది. ఈ నేపథ్యంలో యాచారం మండల పరిధిలోని నక్కర్తమేడిపల్లి సమీపంలో ఇప్పటికే ఓ పోలీస్ ఔట్ పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. కొద్ది నెలలుగా రాత్రి, పగలు ఇద్దరు పోలీస్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. సీఐ లింగయ్య నిత్యం నక్కర్తమేడిపల్లి పర్యవేక్షిస్తున్నారు. ఫార్మాసిటీకి ప్రధాన గ్రామం నక్కర్తమేడిపల్లి కావడంతో పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ గ్రామ శివారులోనే హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి ఆసక్తి చూపుతున్నారు. ఫార్మాసిటీకి భూసేకరణ చేసిన టీఎస్‌ఐఐసీ సైతం పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కావాల్సిన 5 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. ప్రస్తుతం ఆ స్థలంలోనే తాత్కాలిక పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు చేసి సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు.

రెండు పోలీస్ స్టేషన్ల నుంచి గ్రామాల ఎంపిక

హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్‌కు యాచారం, కందుకూరు పోలీస్ స్టేషన్ల నుంచి గ్రామాలను ఎంపిక చేశారు. ఫార్మాసిటీకి భూసేకరణ చేసిన గ్రామాలనే హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్ కింద ఉండేలా ఉన్నతాధికారులు నిర్ణయించారు. యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని నక్కర్తమేడిపల్లి, నానక్‌నగర్, తాడిపర్తి, గొల్లగూడ, కుర్మిద్ద, మంగలిగడ్డతండా, మర్లకుంటతండా, కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయిరెడ్డిగూడ, ముచ్చర్ల, ఉట్లపల్లి, మీరాఖాన్‌పేట, ఆకులమైలారం, పంజాగూడ, మాలగూడ, బేగరికంచె, సార్లరావులపల్లి, బండమీదితండా, గుట్టలతండా, పోచమ్మగడ్డ, పోతుగడ్డతండాలను ఎంపిక చేశారు. రెండు పోలీస్ స్టేషన్ల పరిధిలోని 19 పంచాయతీ, అనుబంధ గ్రామాలను ఎంపిక చేసి ప్రత్యేక హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారు. త్వరలో ఈ పోలీస్ స్టేషన్‌కు ఓ ప్రత్యేక ఎస్‌హెచ్‌ఓ(సీఐ)తో పాటు ఇద్దరు ఎస్‌ఐలు, ఓ పది మందికి పైగా పోలీస్ సిబ్బంది, రెండు మొబైల్ వాహనాలను నియమించే అవకాశం ఉందని పోలీస్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

వచ్చే ఎన్నికల్లో గెలుపు మాదే..



షాబాద్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

- డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

షాబాద్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అన్ని సీట్లు గెలుస్తామని డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఆస్పల్లిగూడ వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం డివిజన్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు పూర్తి చేసి ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని చెప్పిన సీఎం కేసీఆర్ ఇప్పుడు పనులు చేయకుండానే ఏం మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారని విమర్శించారు. రంగారెడ్డి పాలమూరు ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని సచివాలయంలో మంత్రులతో సమావేశం నిర్వహించిన సీఎం కేసీఆర్‌కు తొమ్మిదిన్నర సంవత్సరాలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పాలనకు అనాటి నిజాం పాలనకు ఏ మాత్రం తేడా లేదన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి మళ్లీ ఇందిరమ్మ రాజ్యం తీసుకువచ్చేదుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి పామెన భీంభరత్, సీనియర్ నాయకుడు సున్నపు వసంతం, టీపీసీసీ ఎస్సీ సెల్ విభాగం ఉపాధ్యక్షుడు షాబాద్ దర్శన్ మాట్లాడుతూ.. చేయిచేయి కలిపి బంగారు తెలంగాణ నిర్మించే దిశగా అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటారెడ్డి, సీనియర్ నాయకులు ఉదయమోహన్‌రెడ్డి, రాంరెడ్డి, భార్గవ్‌రామ్, మధుసూదన్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అశ్విని, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

కొత్తగా మరో 13,997 దరఖాస్తులు

- ఇళ్లు, ఖాళీ స్థలాల క్రమబద్ధీకరణకు అర్జీలు
- జీఓ నంబర్ 58,59 దరఖాస్తుల గడవు మే 31 వరకు పొడిగింపు

సాక్షి, రంగారెడ్డిజిల్లా: ప్రభుత్వ భూముల్లో వెలసిన ఇళ్లు, ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణ కోసం జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 1 నుంచి 30 వరకు 13,997 దరఖాస్తులు అందాయి. వీటిలో 22,46,042 గజాల స్థలం ఉన్నట్లు నిర్ధారించారు. జీఓ నంబర్ 58 కింద 7,364 మంది 5,79,683 గజాల విస్తీర్ణంలోని నిర్మాణాలకు దరఖాస్తు చేసుకోగా, 59 కింద 6,633 మంది 16,66,359 గజాల విస్తీర్ణం క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నారు. జీఓ నంబర్ 58 కింద అత్యధికంగా బాలాపూర్ మండలం నుంచి 2,257 దరఖాస్తులు అందగా, అత్యల్పంగా షాబాద్, నందిగామ మండలాల్లో రెండేసి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. కడ్తాల్ నుంచి ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడం గమనార్హం. జీఓ నంబర్ 89 కింద అత్యధికంగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం నుంచి 2,629 దరఖాస్తులు రాగా, అత్యల్పంగా ఫరూఖ్‌నగర్, జిల్లేడు చౌదరిగూడ, కడ్తాల్ మండల కేంద్రాల నుంచి ఒక్కో దరఖాస్తు అందింది. నందిగామ, షాబాద్ నుంచి ఒక్క దరఖాస్తు కూడా అందకపోవడం విశేషం.



మూడో అవకాశం

ప్రభుత్వం 2022 ఆగస్టులో జీఓ నంబర్ 58,59లను తీసుకొచ్చింది. తొలుత 2014 జూన్ 2కు ముందు ఆక్రమణల్లో ఉన్న స్థలాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించింది. అప్పట్లో జిల్లా వ్యాప్తంగా 31,830 మంది దరఖాస్తు చేసుకున్నారు. జీఓ నంబర్ 58 కింద 18,601 దరఖాస్తులు రాగా, అధికారుల విచారణ తర్వాత వీటిలో కేవలం 2,696 మాత్రమే క్రమబద్ధీకరణకు అర్హత పొందాయి. జీఓ నంబర్ 59 కింద 13,229 దరఖాస్తులు రాగా, వీటిలో 2,750 మాత్రమే అర్హత పొందాయి. మెజార్టీ దరఖాస్తులు తిరస్కరణకు గురికావడంతో ప్రభుత్వం వారికి మరో అవకాశం కల్పించింది. కటాఫ్ డేట్‌ను 2014 జూన్ 2 నుంచి 2020 జూన్ వరకు పెంచింది. ఏప్రిల్ ఒకటి నుంచి 30 వరకు మళ్లీ అవకాశం కల్పించింది. ఈ నెల రోజుల్లో 13,997 దరఖాస్తులు అందాయి. స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు దరఖాస్తు గడువును మే 31 వరకు పొడిగించింది.

ఏప్రిల్‌లో అందిన దరఖాస్తులు.. విస్తీర్ణం (గజాల్లో)..

మండలం	58 జీఓ	విస్తీర్ణం	59 జీఓ	విస్తీర్ణం
అబ్దుల్లాపూర్‌మెట్	1,298	1,10,664	2,629	562.74
ఆమనగల్లు	30	2,800	40	10,031
బాలాపూర్	2,257	1,49,530	280	51,478
చేవెళ్ల	60	5,359	25	12,589
ఫరూఖ్‌నగర్	04	364	01	300
గండిపేట్	244	18,752	201	1,02,050
హయత్‌నగర్	960	73,897	758	47,240
ఇబ్రహీంపట్నం	145	15,389	267	1,13,328
జిల్లేడు చౌదరిగూడ	06	601	01	222
కడ్తాల్	-	-	01	309
కందుకూరు	07	627	54	14,134
కేశంపేట	08	852	21	3,930
కొందుర్గు	07	805	02	234
కొత్తూరు	12	1,116	65	22,809
మాడ్గుల	02	155	09	2,345
మహేశ్వరం	217	20,801	60	25,381
మంచాల	23	2,592	39	10,142
మొయినాబాద్	20	1,998	98	1,33,162
నందిగామ	02	245	-	-
రాజేంద్రనగర్	584	51,861	108	35,921
సరూర్‌నగర్	602	39,613	398	37,909
శేరిలింగంపల్లి	747	69,275	1,195	3,10,970
షాబాద్	02	101	-	-
శంషాబాద్	09	784	33	13,010
శంకర్‌పల్లి	74	6,981	218	85,532
తలకొండపల్లి	17	1,903	93	40,361
యాచారం	27	2,618	37	10,898

సమస్యలు పరిష్కరించండి

- రైల్వే అధికారులను కలిసిన ఎంపీ రంజిత్‌రెడ్డి



రైల్వే జనరల్‌మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌ను కలిసి వినతిపత్రం ఇస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు తదితరులు

చేవెళ్ల: రైల్వేశాఖ పరిధిలో పలు సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని త్వరగా పరిష్కరించాలని చేవెళ్ల ఎంపీ డాక్టర్ జి. రంజిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్వే భవన్‌లో దక్షిణ మధ్య రైల్వే జనరల్‌మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్‌ను ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్‌తో వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. పిల్లోనిగూడ–పాలమాకుల మధ్య రైల్వే గేట్‌ను మూడు నెలలుగా మూసివేశారని, దీంతో పిల్లోనిగూడ, మక్తగూడ, గూడూరు, అచ్చంపేట, నవాజీపూర్, బోటిగూడ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మాదాపూర్–హఫీజ్‌పేట్ రైల్వే ట్రాక్ చుట్టు పక్కల డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, ట్రాక్ కింద నుంచి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కోసం అనుమతించాలన్నారు. బీదర్–హైదరాబాద్ ఇంటర్ సిటీ ట్రెన్ వికారాబాద్‌లోని మర్పల్లి వద్ద ఆపాలని కోరారు. చేవెళ్లపార్లమెంట్ పరిధిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

మహిళాభివృద్ధికి బాటలు వేయాలి

- స్థాయీ సంఘం సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి

సాక్షి, రంగారెడ్డిజిల్లా: మహిళలు స్వయం ఉపాధి పొందేలా చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఏ అధికారులను జెడ్పీ చైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం స్థాయీ సంఘం సమావేశాల్లో ఆమె మాట్లాడారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు సహకరించాలని సూచించారు. జిల్లాలో ఫిట్‌నెస్‌లేని వాహనాలను తనిఖీ చేసి, సీజ్ చేయాలని ఆర్టీఏ అధికారులను ఆదేశించారు. మహిళలకు న్యూట్రిషన్ కిట్లు అందజేయాలని, ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. వైకుంఠధామాలకు కరెంట్ కనెక్షన్లు జారీ చేయాలని విద్యుత్‌శాఖ అధికారులను కోరారు. సమావేశంలో వైస్ చైర్మన్ ఈట గణేశ్, జెడ్పీటీసీలు శ్రీలత, వెంకట్రాంరెడ్డి, రాగమ్మ, కాలె శ్రీకాంత్, జంగమ్మ, దేవదాసు, జెడ్పీ సీఈఓ దిలీప్ కుమార్, డిప్యూటీ సీఈఓ రంగారావు పాల్గొన్నారు.

మహేశ్వరంతో ఆత్మీయ అనుబంధం



జడ్జి వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న న్యాయవాదులు

- జడ్జి ఫర్హీన్ కౌసర్
- బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు

మహేశ్వరం: న్యాయ సేవలు అందించడంలో మహేశ్వరంతో అన్ని తీపి గుర్తులే ఉన్నాయని, న్యాయవాదులు, ఉద్యోగులతో ఆత్మీయ బంధం ఉందని మహేశ్వరం కోర్టు జడ్జి ఫర్హీన్ కౌసర్ పేర్కొన్నారు. మంగళవారం మహేశ్వరంలోని ప్రభుత్వ అతిథి గృహంలో జడ్జికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి పేదవారికి న్యాయ సేవలు అందించడం తనకు గర్వంగా ఉందన్నారు. త్వరగా కేసులు పరిష్కరించడం, న్యాయ సేవలు అందించడంలో న్యాయవాదులు, కోర్టు ఉద్యోగుల సేవలు మరువలేనిదన్నారు. మహేశ్వరంలో తనకు లభించిన ఆదరణ ఎప్పటికీ వరువలేమన్నారు. కార్యక్రమంలో కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రమేష్ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరికిషన్ గౌడ్, కోశాధికారి మురళి, స్పోర్ట్స్ అండర్ కల్చరల్ సెక్రటరీ ఎండీ నసీర్ పాషా, సీనియర్ న్యాయవాదులు ఏ ఇజ్రాయేల్, శ్రీనివాస్ చారి, అశోక్, శ్రీపాల్‌రెడ్డి, రాజేష్, సీఐ మధుసూదన్, ఎక్సైజ్ సీఐ వీణారెడ్డి, ఎస్ఐలు ప్రవీణ్, హన్మంత్, సుబ్బారెడ్డి, రవీందర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం కేసీఆర్



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పారిశుధ్య కార్మికులు, నాయకులు

- సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి
- పారిశుధ్య కార్మికుల వేతనం పెంపుపై హర్షం

కడ్తాల్: నిరుపేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని, ఆయన పేదల పక్షపాతి అని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జీ లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు . రాష్ట్రంలోని పంచాయతీ పారిశుధ్య కార్మికుల వేతనాన్ని రూ.1000 చొప్పున పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు. పారిశుధ్య కార్మికులు, సిబ్బందితో కలిసి మంగళవారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం లక్ష్మీనర్సింహారెడ్డి మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం తపించే కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. సకల హంగులతో నూతన సచివాలయాన్ని నిర్మించి, దానికి అంబేడ్కర్ పేరు పెట్టడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, రైతు బంధు గ్రామ కోఆర్డినేటర్ నర్సింహ, ఉప సర్పంచ్ రామకృష్ణ, నాయకులు జహంగీర్ అలీ, రాంచంద్రయ్య, నాగార్జున, వెంకటయ్య, రవి, జంగయ్య పాల్గొన్నారు.

మూటతో వెళ్లి.. పోలీసులకు చిక్కి..

- మహిళను హత్య చేసి పడేసేందుకు వెళుతుండగా పట్టుకున్న పోలీసులు
- ముగ్గురు నిందితుల రిమాండ్
- వివరాలు వెల్లడించిన ఏసీపీ కుషాల్కర్



కేసు వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ కుషాల్కర్



నిందితులు రాములు, శారద, జ్యోతి

షాద్‌నగర్‌రూరల్: పసికందు కొనుగోలు వ్యవహారం ఓ మహిళ దారుణ హత్యకు దారి తీసింది. మృతదేహాన్ని మూటగట్టి గుట్టుగా ఊరుబయట పడవేసేందుకు వెళుతుండగా పెట్రోలింగ్ పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన సోమవారం అర్ధరాత్రి రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో చోటు చేసుకుంది. కేసు వివరాలను ఏసీపీ కుషాల్కర్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. వివరాలు.. మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలం రాఘవాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బద్లితండాకు చెందిన సబావత్ రాములు షాద్‌నగర్‌లోని పటేల్‌రోడ్డులో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. హమాలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రాములు, శారద దంపతులకు కూతురు ఉంది. అయితే తమకు కొడుకు లేడనే బెంగతో దంపతులు ఉన్నారు. కాగా, ఇదే కాలనీలో ఉంటున్న బిహార్ చెందిన పురుషోత్తం.. దేవకి(27) అనే మహిళతో సహజీవనం చేస్తున్నాడు. పురుషోత్తంతో తనకున్న పరిచయం దృష్ట్యా తమ బాధను చెప్పుకున్నారు. దీంతో మగ పిల్లవాడు ఉన్నాడు కొనుక్కుంటారా అని పురుషోత్తం చెప్పడంతో విషయాన్ని రాములు తన భార్య శారద, మరదలు సాలమ్మ దృష్టికి తీసుకెళ్లాడు. చివరకు బాలుడిని కొనుగోలుకు అంగీకారం కుదిరింది.

లక్షన్నరకు కుదిరిన ఒప్పందం

ఐదు నెలల క్రితం దేవకి, పురుషోత్తం కలిసి బాలుడిని రాములుకు రూ. 1.5 లక్షలకు విక్రయించారు. తర్వాత పురుషోత్తం కనిపించకుండా వెళ్లిపోయాడు. కొంత కాలం తరువాత దేవకి వచ్చి తనకు డబ్బులు కావాలని అడగడంతో ఇచ్చారు. ఇదే క్రమంలో డబ్బుల కోసం రాములు శారద దంపతులను వేధించసాగింది. డబ్బులు ఇవ్వకపోతే నా పిల్లాడిని నేను తీసుకువెళతానని చెప్పడంతో విసుగు చెందిన రాములు.. దేవకిని ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ నెల ఒకటో తేదీన రాత్రి సమయంలో దేవకి.. రాములు ఇంటికొచ్చి మళ్లీ గొడవకు దిగింది. రాములు దంపతులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వినలేదు. దీంతో అందరూ కలసి దేవకి గొంతు నులిమి హత్య చేశారు.

మూట తీసుకెళుతుండగా..

అర్ధరాత్రి సమయంలో ఎవరికి తెలియకుండా దేవకి మృతదేహంతో ఉన్న మూటను రాములు ఎత్తుకొని పటేల్ రోడ్డు నుంచి బుచ్చిగూడ వైపు వెళుతున్నాడు. అదే సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు రఫీ, భూపాల్‌రెడ్డిలకు అనుమాసం రావడంతో మూట విప్పి చూశారు. సంచిలో మహిళ మృతదేహం కనిపించడంతో కంగుతిన్నారు. దీంతో వెంటనే రాములును అదుపులోకి తీసుకొని విచారించగా.. నేరాన్ని ఒప్పుకున్నాడు. దీంతో నిందితులు రాములు, శారద, జ్యోతిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

సీపీ చేతుల మీదుగా రివార్డులు

సమయ స్ఫూర్తితో వ్యవహించిన పెట్రోలింగ్ పోలీసులు రఫీ, భూపాల్‌రెడ్డిలను సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, డీసీపీ నారాయణరెడ్డి అభినందించి రివార్డులను అందజేశారు.

అన్నదాతలను ఆదుకుంటాం

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



ఆగిర్యాల గ్రామంలో వరి పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తదితరులు

కొందుర్గు: అకాల వర్షాలకు పంటలు కోల్పోయిన అన్నదాతలను అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హామీ ఇచ్చారు. మంగళవారం మండలంలోని ఆగిర్యాల గ్రామంలో వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాలను ఎవరు ఆపలేరన్నారు. అయితే పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకుంటామని పేర్కొన్నారు. అన్నదాతలు అధైర్య పడరాదని సూచించారు. దెబ్బతిన్న పంటల నివేదిక ఇవ్వాలని రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పంట నష్ట వివరాలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్‌కుమార్, ఏఈఓ శ్రీశైలం, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



రాష్ట్ర వ్యవసాయ, సహకార సంఘం చైర్మన్‌గా నియమితులైన రాజావరప్రసాద్‌రావ్ మంగళవారం నగరంలో మంత్రి సబితారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను మంత్రి అభినందించారు. మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

– షాద్‌నగర్

యువతి అదృశ్యం



హీనా బేగం (ఫైల్)

పహాడీషరీఫ్: యువతి అదృశ్యమైన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జల్‌పల్లి వాదే ముస్తఫా బస్తీకి చెందిన రజియా బేగం చిన్న కూతురు హీనా బేగం(22) ఇంటర్ వరకు చదివి ఇంటి వద్దే ఉంటుంది. ఈ నెల 1వ తేదీ రజియా తన కుమారుడితో కలిసి బంధువుల ఇంటికి వెళ్లింది. మధ్యాహ్నం వచ్చి చూడగా కుమార్తె కనిపించలేదు. ఆమె ఆచూకీ కోసం స్థానికంగా వెతికినా ప్రయోజనం లేకపోయింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడి అదృశ్యం



లక్ష్మారెడ్డి(ఫైల్)

మొయినాబాద్: కూతురు వద్దకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్తానని బయలుదేరిన ఓ వృద్ధుడు కనిపించకుండా పోయాడు. ఈ సంఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. చేవెళ్ల మండలం గుండాల గ్రామానికి చెందిన ఎస్ లక్ష్మారెడ్డి(65) ఆదివారం మొయినాబాద్ మండలం పెద్దమంగళారం గ్రామంలోని కూతురు ఇంటికి వచ్చాడు. సోమవారం ఉదయం గుండాల గ్రామానికి బయలుదేరాడు. కానీ ఇంటికి చేరలేదు. అతని ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వృద్ధుడి ఆచూకీ తెలిసిన వారు సెల్ నంబర్ 9849696632, 9908282778కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలామృతం పంపిణీ

ఇబ్రహీంపట్నం: చిన్నారులు పౌష్టికాహార లోపానికి గురి కారాదనే ఉద్దేశంతో బాలామృతం ప్లస్‌ను పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా పిల్లలకు బాలామృతం ప్లస్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ శాంతి శ్రీ మాట్లాడుతూ.. చిన్నారులు వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు, తగ్గ ఉండాలన్నారు. చిన్నారులు ఆరోగ్య వంతులుగా ఎదిగేందుకు బలమైన పౌష్టికారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కృపేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సీ వెంకటరమణారెడ్డి, సూపర్‌వైజర్లు తులసి, పల్లవి, అరుణ, సరళ, కల్పన పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మంచాల: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఆగాపల్లి సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. మంచాల ఎస్ఐ రామన్‌గౌడ్ కథనం ప్రకారం.. దేవర కొండకు చెందిన ఏ సురేష్(35) నగర శివారులోని నాదర్ గుల్‌లో నివాసం ఉంటున్నాడు. నగరంలోని బంధువులకు తమ్ముడి వివాహ పత్రికలు ఇచ్చేందుకు దేవరకొండ నుంచి బైక్‌పై వచ్చాడు. తిరుగు ప్రయాణంలో ఆగాపల్లి సమీపంలో ఆర్టీసీ బస్సు సురేష్ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సురేష్ అక్కడికక్కడే చనిపోయాడు. సమాచారం తెలుసుకున్న మంచాల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గృహిణి ఆత్మహత్య

మొయినాబాద్: భర్త వేధింపులు తాళలేక గృహిణి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన మండలంలోని పెద్దమంగళారంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. సంగారెడ్డి జిల్లా, రామచంద్రపురం మండలం తెల్లాపూర్‌కు చెందిన కే నవనీత(30)కు మొయినాబాద్ మండలం పెద్దమంగళారం గ్రామానికి చెందిన కే అనిల్ కుమార్‌తో తొమ్మిదేళ్ల క్రితం వివాహం జరిగింది. అనిల్‌కుమార్ రోజూ మద్యం తాగి వచ్చి భార్యతో గొడవ పడేవాడు. సోమవారం రాత్రి భార్యతో గొడవపడి ఆమెకు అక్రమ సంబంధం అంటగట్టి వేధించడంతో అవమానం భరించలేక అర్ధరాత్రి ఆత్మహత్య చేసుకుంది. తమ కూతురు మరణంపై భర్త అనిల్‌కుమార్‌పై అనుమానం ఉందని మృతురాలి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

హక్కులను కాలరాస్తున్న కేంద్రం




సంఘం జెండాను ఆవిష్కరిస్తున్న జంగయ్య తదితరులు

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య

కొత్తూరు: ఏళ్ల తరబడి పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సవరణ పేరుతో కాలరాస్తున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి పీ జంగయ్య ఆరోపించారు. మంగళవారం మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చట్టాల సవరణ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాల కారణంగా కార్మికులు అన్ని విధాలుగా నష్టపోతున్నట్లు అన్నారు. కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు కేవలం కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూర్చే విధంగా వ్యవహరించడం దారుణమన్నారు. దేశ సంపదను కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెట్టడం కారణంగా ఆర్థిక వ్యవస్థ మరింత బలహీనపడే అవకాశం ఉందన్నారు. సవరించిన కార్మిక చట్టాలను ఉపసంహరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అన్ని సంస్థల్లో కార్మికులకు 8గంటల పని వేళలను నిర్ణయించాలని కోరారు. ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. లేని పక్షంలో కార్మిక సంఘాలతో కలిసి దేశవ్యాప్త పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పర్వతాలు, జిల్లా నాయకులు జంగయ్య, శ్రీను, మండల అధ్యక్షుడు షకీల్, నాయకులు జంగయ్య, శివ, అశోక్‌చారి, మైసయ్య, మహబూబ్ పాల్గొన్నారు.

ప్రతి గింజా కొనుగోలు చేస్తాం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
- ఆమనగల్లులో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఆమనగల్లు: రైతుల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో రైతుల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. అన్నదాతలు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఆమనగల్లులోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం చైర్మన్ జీ వెంకటేశ్‌గుప్తాతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పంటల దిగుబడులు జరుగుతున్నాయన్నారు. సాగుకు ఉచిత విద్యుత్, సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ, రైతుబంధు పథకం, రైతు బీమా, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వివిధ ఎత్తిపోతల పథకాల ద్వారా 2.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. డీ 82 కాలువ భూ నిర్వాసితులకు ప్రభుత్వం రూ. 27కోట్లు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జీ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ అనురాధ, డీసీసీబీ డైరెక్టర్ జీవెంకటేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు సరిత, కుమార్, బీఆర్ఎస్ నాయకులు పత్యానాయక్, బాలస్వామి, వీరయ్య, సయ్యద్‌ఖలీల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విఠాయిపల్లికి చెందిన మంగమ్మకు సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కును అందజేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

MUSIC & DANCE

■ Shalom International School of Music. 45 Days Summer Classes Learn Songs & Notations KeyBoard, Guitar, Piano, Drums, Violan, Octapads & Vocals at S R Nagar & Kukatpally. Plz Contact: 9440879114, 7799729797 [HA-93061]

Real Estate

BUILDING & CONSTRUCTION

■ కేవలం 1600/-లకే Per Sft. నాణ్యమైన మెటీరియల్‌తో, 100% వాస్తు, క్వాలిటీ ఇంజనీర్లచే మీకు నచ్చిన రీతిలో ఇండ్లు బిల్డింగ్‌లు కట్టి ఇవ్వబడును. ఫోన్ : 9494707023 [HA-93169]

PLOT FOR SALE

■ సదాశివపేట బాంబే హైవేకి ఆనుకొని అన్ని డెవలప్‌మెంట్‌లతో DTCP అప్రూవ్డ్ విల్లా ప్లాట్స్ అమ్మకానికి కలవు & మార్కెటింగ్ టీమ్ కావలెను. ఫోన్ : 8008005082. [HA-1648]

■ నారాయణఖేడ్ 150000/-రూ. 121గ॥ ప్లాటు 20000/కు గెలుచుకోండి. స్పాట్ పేమెంట్ పై 50% డిస్కౌంట్ 75000/- మాత్రమే EMI 3600/- కలదు. ఫోన్ : 8121992446 [H-792872]

■ VJA, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. గన్నవరం, బందర్ రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 17,500. సంప్ర : ✆ 99668 71039 [B-31]

■ బెంగుళూరు హైవే కొత్తూరు నందు HMDA ప్లాట్లు, బాలానగర్ నందు DTCP బ్యూటిఫుల్ ఫామ్ ప్లాట్లు బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. సంప్ర॥ 9963632267 [G-3074]

Services

■ Independent House, Apartments, Flats, పై Private Finance & Personal Business, Housing, Mortgage Loans Banks నుండి ఇప్పించబడును. Ph: 7981878405. [H-797528]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-797519]

HOME NEEDS

PEST CONTROL

■ చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227 [HA-10741]

WATER PROOFING

■ శ్రీసాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: మీ ఇంట్లో వాటర్ లీకేజీ ఉందా! సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్రూమ్స్, సైడ్‌వాల్స్, టెర్రస్, ఎటువంటి లీకేజీ అయినా కెమికల్స్‌తో బాగు చేయబడును. 9948270898 [H-781480]

PERSONAL CARE

CHANGE OF NAME

■ నేను, బుద్ధి ప్రకాష్ (పాత పేరు) S/o. పూనమ్ చంద్, R/o. 8-2-293/82L/70-A, రోడ్ నెం. 12, MLA కాలనీ, బంజారా హిల్స్, Hyd., TS-500034. పాస్‌పోర్ట్ బేరింగ్ నెం. RO 155627, నేను నా పేరును బుద్ధి ప్రకాష్ తోష్నీవాల్ (కొత్త పేరు)గా. మార్చుకున్నాను. [HA-01155]

■ I, Arfia Anjum W/o Mohammad Maheboob Hussain R/o Tolichowki, Hyd-500008. Have changed my name from Mohammed Arfia Anjum to Arfia Anjum for all record purpose. [HA-10758]

■ I Shivaleela, D/o Revanasiddana gouda Flat No. 504, Aditya westend Apartment, Street No. 2, Umanagar, Near Begumpet Metro Station, Begumpet, Hyderabad-50016. Have changed my name to Shivaleela. R. Patil for all future purposes. [UA-31439]

LOST

■ I, KUMBA SURESH, S/o. Late. Kumba Nageshwar Rao, R/o. H.No. 29-1379/4/2, East Kakatiya Nagar, Rama Krishna High School, Neredmet, Medchal, Malkajgiri Dist - 500047. I Lost My Passport Bearing No : N9809025. While Traveling by Two Wheeler From Neredmet to My Home in Kakatiya Nagar. If Any found Please Call.9052887973 [H-781612]

■ I, Ainapur Aravind Gupta R/o. H No.1-3-183/40/21/62, Gandhinagar, Hyd T S. I have Lost my Original Sale Deed Vide Doct. No. 2075/1995 registered at S.R.O Ibrahimpatnam, which was misplaced in my Clinic at Gandhinagar, Kavadiguda. If it is found please Call: 9441946345. [H-781668]

Wanted

■ రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్‌లో ఉంటూ పని చేయుటకు అర్హులైన యువ టీచర్స్ & ట్యూటర్స్ కమ్ వార్డెన్స్ కావలెను. జీతం: 15000-18000, హయత్‌నగర్, Hyd. ఫోన్ : 8790998430 [H-797464]

■ సెక్యూరిటీ గార్డ్స్, సెIIసూపర్‌వైజర్, కా॥ L.B. నగర్, ఘట్‌కేసర్, బాచుపల్లి, కొంపల్లి, జీడిమెట్ల, కాజగూడ & ఆఫీస్ బాయ్స్, హౌస్ కీపింగ్ కా॥ మంచి జీతం. మెట్రో మేనేజ్‌మెంట్. ఫోన్ : 9885657755, 9963077722. [H-781417]

■ డైరెక్ట్ జాబ్ 18-50 సం॥ల మహిళలు మాకంపెనీ కొరకు వెంటనే కావలెను. ఉచిత వసతి+ భోజనం, జీ॥ 16-30వేల వరకు. స్పాట్ జాయినింగ్. ఫోన్ : 8886733005 / 008 [HA-10829]

■ ఇంటిపని, బేబీకేర్, పేషెంట్‌కేర్, వంటపనికి భార్య-భర్తలు, ఆఫీస్ స్టాఫ్, Female. Sal:15K to 20K రూం+ భోజనం, లోన్, బోనస్ ఫ్రీ. 8Hrs, 10Hrs, 24Hrs. ఫోన్:9160002193, 9160002192 [H-796850]

■ హాస్పిటల్ క్యాంటీన్‌లో పనిచేయుటకు బాయ్స్ కావలెను. జీతం: 12వేల వరకు. ఉచిత వసతి+భోజనం వివేకానంద హాస్పిటల్ క్యాంటీన్, CM క్యాంప్ ఆఫీసు ప్రక్కన, సోమాజిగూడ. ఫోన్: 9247192984 [H-793422]

■ సిట్టింగ్ జాబ్స్-టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, డాటా ఎంట్రీ, న్యూస్ రిపోర్టర్లు, వీడియో ఎడిటింగ్, కలెక్షన్ MKTG స్టాఫ్, డ్రైవర్లు, హెల్పర్లు, సూ. వైజర్స్, జీ.10-20K+ఫ్రీ హాస్టల్@ 9505261777 [H-797623]

■ ప్రముఖ కంపెనీ ప్రచార పత్రాలు పంపుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000 + ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. ఫోన్: 8341371684 [G-785892]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 16K-18K ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్: 9640258899 [H-793421]

■ శ్రీ లక్ష్మి హోంకేర్: HYDలో వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు బేబీకేర్ ఇంటి/వంటపనికి స్త్రీ/పు కావలెను. జీతం: 16K-18K రూం+ మీల్స్ ఫ్రీ. 9347148051 [G-562]

■ పౌడర్ కోటింగ్ కంపెనీలో పనిచేయుటకు Exp. కలిగిన సూపర్‌వైజర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. కూకట్‌పల్లి ప్రశాంత్ నగర్. ఫోన్ : 9849168960, 9059063524 [HA-29419]

■ Wanted Marketing Incharges, Vice Principals, Marketing Team Leaders, Age: 25 to 45, Female Tele Callers, Female Hostel Incharges, Age: 21+, Salary: 10000/- to 25000/- Any Degree, Job Location: Dilsukhnagar, Hyd. Contact: 8978180857, 9246747481 [G-4217]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్

సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు), ప్రతి అదనపు లైనుకు రూ. 540/-

గమనిక : అదనపు మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34 Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453